

సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 1 అక్టోబర్ 2025 పేజీలు 8


# మోడల్ కోడ్ పకడ్బందీగా అమలు చేయాలి - కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి :** ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ, గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ సోమవారం విడుదలైన దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమానవళి పకడ్బందీగా అమలు కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.మంగళ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వి.సి కన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం ఎం.పీ.డీ.ఓలు,,తహాశీల్దార్ లు,ఎఫ్.ఎస్.టి.బృందాలు,సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు,ఎన్నికల వ్యయం ,ఇతర అంశాలపై వివరించారు. ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది నిష్పక్ష పాతం గా ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. ఎఫ్.ఎస్.టి.టీమ్ లు సమర్థంగా పని చేయాలని సూచించారు విద్యుత్ స్తంభాలు,డివైడర్ ల పై పబ్లిక్ ప్రదేశాలలో కూడా రాజకీయ పార్టీల పోస్టర్ లు తొలగించాలని



ఆదేశించారు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో, ఎం.పి.టి.సి.,జడ్.పి.టి.సి.ఎన్నికలు రెండు విడతల్లో ఎన్నికల నిర్వహించనున్నట్లు తెలిపారు.రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, ఊరేగింపుకు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మోడల్ కోడ్ అమలు పై ప్రతి రోజు నివేదికలు సమర్పించాలని సూచించారు. లౌడ్ స్పీకర్ లు,రోడ్ షో లకు నిర్దేశిత సమయం లోగా ముగించాలని తెలిపారు కొత్త పథకాలు శంకుస్థాపనలు,ప్రారంభం చేయవద్దని తెలిపారు. కరపత్రాలు పోస్టర్ లపై ప్రచురణకర్త పెరు,కాపీలు ముదిరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 24%ఇ%7 హెల్ప్ లైన్, ఫిర్యాదుల పరిష్కార సెల్ ఏర్పాటు చేసి పౌర సరఫరాల సంస్థ డి.ఎం.ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన నుండి ఎన్నికల ఖర్చు నమోదు చేయాలని,నిర్ణీత ప్రొఫార్మా ప్రకారం ఎన్నికల లో ప్రచార వ్యయం సమర్పించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు.పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ. భవనాలు పాఠశాలల్లో సౌకర్యాలు పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను మరోమారు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ హాల్ లను గుర్తించాలని అన్నారు. కాగా, ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్ పి.సి. ఈ. ఓ వెంకటరెడ్డి, డి.పి. ఓ పార్థ సారథి,నోడల్ అధికారులు పాల్గొన్నారు. 71

# నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

## - నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

**కృష్ణా సూర్య న్యూస్ :** కర్ణాటక రాష్ట్రంలో క్లౌడ్ బరెస్ట్ వల్ల కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో వరద నీటిని కిందికి వదలటంతో మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలంలోని వాసవినగర్,కుసుమూర్తి,ఎస్కె పల్లి,తంగిడి, హిందూపూర్, కుసుమూర్తి,మారుతి నగర్ ప్రాంతాలు నీట మునిగాయి.వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రాష్ట్ర పశుసంవర్ధక, డైయిరీ అభివృద్ధి, క్రీడా, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులు అందరిని ముందుగానే అలెర్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



మంగళవారం తంగిడి సంగమ క్షేత్రం వద్ద వెలసిన శ్రీ దత్త భీమేశ్వరాయలను జలదిగ్బంధం కావడంతో, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటించి నది తీరాన పరివాహక ప్రాంతాల పరిస్థితిని పరిశీలించారు.ఏవిధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 2008-09 సంవత్సరంలో భారీ వరద వచ్చింది.ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే ఆ స్థాయిలో వరద రావడం జరిగిందన్నారు దాదాపుగా 6 లక్షల క్యూసెక్కులకు పైచిలుకు వరద నీరు కిందికి రావడం తో అన్ని శాఖలను సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రాణ,పశువుల నష్టం జరగలేదన్నారు. అయిన సరే ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను అందరిని గుడేబల్లూరు ప్రభుత్వ పాఠశాల, మేరి పాఠశాలల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించిన్నట్లు పేర్కొన్నారు.వరదల ప్రభావంతో వల్ల పంట నష్టం వాటిల్లిందని,మరి కొద్ది రోజుల్లో వరి కోత దశలో ఉన్నాయన్నారు. వరద తగ్గిన తరువాత నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కు తహసీల్దార్ ను ఆదేశించారు. నష్టపోయిన వరద బాధితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు. తాత్కాలికంగా పునరవాసంలో ఉన్నవారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రి వాకిడి శ్రీహరి అధికారులను ఆదేశించారు. సీఐ రామ్ లాల్, ఎస్సై నవీద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి తో పాటు జి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజప్ప గౌడ ,ఆనంద్ గౌడ్ ,రవీందర్, నరసింహారెడ్డి,పల్లె సురేష్, యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్,మాజీ సర్పంచ్ రాధ మహాదేవ్,తదితరులు ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులదే కీలక పాత్ర

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి, సూర్య ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులది కీలక పాత్ర ఉంటుందని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వారి బాధ్యతల పై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు రిటార్జింగ్ అధికారులది కీలక బాధ్యత ఉంటుందని తెలిపారు. స్థానిక ఎన్నికలు వనపర్తి జిల్లాలో రెండు విడతల్లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడత ఎన్నికల నిర్వహణకు అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదల చేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదే అన్నారు. అంతకంటే ముందుగానే రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని తగిన సిబ్బంది, గోడ గడియారం, వంద మీటర్ల హద్దు సూచించే బౌండరీ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ ను ఆర్. ఒ కార్యాలయం, కలెక్టరేట్ నోటీస్ బోర్డు పై పెట్టాల్సి ఉంటుందన్నారు. మొదటి విడత ఎన్నికలకు అక్టోబర్ 9 నుండి 11వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుంది. రెండవ విడత ఎన్నికలకు అక్టోబర్ 13 నుండి 15వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుంది. నాలినేషన్ ప్రక్రియను వీడియోగ్రఫీ చేయించాలని, నామినేషన్ పత్రంలో అభ్యర్థి ఏమైనా తప్పులు చేసిన, సంతకాలు లేకున్నా, తగిన ధృవ పత్రాలు జత చేయకున్నా రిటర్నింగ్ అధికారి గుర్తించి సరి చేయించాలని, నామినేషన్ సాధ్యమైనంతవరకు రిజెక్ట్ కాకుండా చూడాలని ఆదేశించారు. ఏదైనా ధ్రువపత్రం జతచేయని పక్షంలో నిర్దుష్ట సమయంలో అభ్యర్థికి నోటీస్ జారీ చేయాలని, సకాలంలో ధృవీకరణ పత్రం సమర్పించని పక్షంలో మాత్రమే నామినేషన్ రిజెక్ట్ చేయాలని సూచించారు. నామినేషన్ వేసేందుకు 100 మీటర్ల పరిధిలో కేవలం ఒకే ఒక వాహనం వచ్చేందుకు అనుమతి ఉంటుంది. నామినేషన్ వేసేందుకు ఆట. ఒ గదికి ముగ్గురు కన్నా ఎక్కువ మంది వెళ్లడానికి వీలు లేదని నియమావళి వివరించారు. నామినేషన్ ఉపసంహరణ అనేది నిర్దిష్ట తేదీ నాడు నిర్దిష్ట సమయంలో మాత్రమే ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని సూచించారు. గుర్తులు కేటాయింపు అనేది సైతం నిబంధనలకు అనుగుణంగా కేటాయించాల్సి ఉంటుందని తెలిపారు. గుర్తులు కేటాయింపు విషయంలో గుర్తింపు పొందిన పార్టీల గుర్తులు బి.ఫారం ఇచ్చిన అభ్యర్థులకు కేటాయించి స్వతంత్ర అభ్యర్థుల విషయంలో అభ్యర్థి పేరుకు తెలుగు అక్షరాలకు అనుగుణంగా గుర్తులు కేటాయించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులది చాలా కీలక పాత్ర ఉంటుందని, అందువల్ల ఎన్నికల నియమావళి ప్రతి పేజీ ప్రతి అక్షరాన్ని చదువుకొని అనుమానాలు నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, రిటర్నింగ్ అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
1 అక్టోబర్ 2025

## కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభను సంతరించుకుంది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాష్టమి వేడుకలు
## ఆచారం పాటించిన ఖత్రి సమాజం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రధానంగా ఖత్రీ కులస్థులు దుర్గాష్టమిని అత్యంత పవిత్ర పండుగగా భావిస్తు ఘనంగా నిర్వహించుకుంటారు.ఈ సారి కూడా దేవి నవరాత్రులను తొమ్మిది రోజులు పవిత్రంగా ఉపవాసాలతో అమ్మవారిని కొలిచారు.సాంప్రదాయ ఆచారంగా వస్తున్న ప్రకారం దుర్గాష్టమి రోజు మంగళవారం అర్ధరాత్రి అమ్మవారికి గొర్రెలను బలిచ్చి నైవేద్యం సమర్పణ చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సారి ఒక్క నారాయణపేట పట్టణంలోనే ఖత్రీ కులస్థులు ప్రతి ఇంటికి ఒక గొర్రె చొప్పున దాదాపు 3వందలకు పైగా అమ్మవారికి గొర్రెలను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.వాటిని కర్ణాటకలోని అమీన్ ఘడ్ నుంచి కొనుగోలు చేసుకు వచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్, జిల్లా నాయకులు రాజశేఖర్ గౌడ్, జగదీష్ గౌడ్ మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతు బాంధవుడు, అపర భగీరథుడు, జలప్రదాత, అందరి మేలు కోరే మంచితనం కలిగిన నిండైన వ్యక్తిత్వం, మాటలో మెత్తదనం, మనసులో నవనీతం, ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి ఆల వెంకటేశ్వర్ రెడ్డి అని కొనియాడారు. అలాగే గౌడ గీతకార్మికులు అనేక సమస్యలతో సతమతమవు తున్నందున, వారి సంక్షేమం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తగ్గిన బాల్య వివాహాలు

**- బాల్య వివాహాలు లేని దేశంగా మారే దిశగా భారతదేశం, రికార్డు స్థాయిలో 69 శాతం కేసులు తగ్గాయి**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** భారతదేశంలో బాల్య వివాహాలు గణనీయంగా తగ్గాయి, ఆడపిల్లల వివాహాలు 69 శాతం మరియు అబ్బాయిల వివాహాలు 72 శాతం తగ్గాయని ఒక కొత్త నివేదిక తెలిపింది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్( జే ఆర్ సి) విడుదల చేసిన "టిప్పింగ్ పాయింట్ టు జీరో: ఎవిడెన్స్ టువార్డ్స్ ఎ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా" అనే నివేదిక, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బలమైన నిరోధకాలుగా అరెస్టులు మరియు ఎఫ్ఐఆర్ లను హైలైట్ చేస్తుంది. బాలికల బాల్య వివాహాలలో అస్సాం 84 శాతం తగ్గుదలతో ముందంజలో ఉంది, తరువాత మహారాష్ట్ర మరియు బీహార్ (70 శాతం ఒక్కొక్కటి), రాజస్థాన్ (66 శాతం) మరియు కర్ణాటక (55 శాతం) ఉన్నాయి. తెలంగాణ లోని నారాయణపేట జిల్లాలోని జే ఆర్ సి భాగస్వాములలో ఒకరైన విజన్ సంస్థ, జిల్లా పరిపాలన, గ్రామ పెద్దలు మరియు పిల్లల రక్షణ కోసం కమ్యూనిటీ కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తుంది. గత మూడు సంవత్సరాలలో ఎన్జీవో %ళి%ఆపబడిన/నిరోధించబడిన బాల్య వివాహాల 1230 సంఖ్యను%రి% నిలిపివేసింది. ఈ నివేదికను జే ఆర్ సి పార్టనర్ ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ చొరవతో కూడిన సెంటర్ ఫర్ లీగల్ యాక్షన్ అండ్ బిహేవియర్ చేంజ్ ఫర్ చిల్డ్రన్ (సి- ల్యాబ్) తయారు చేసింది. 250 కంటే ఎక్కువ ఎన్జీవో లతో అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటైన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, దేశవ్యాప్తంగా 451 జిల్లాల్లో పిల్లల రక్షణ కోసం పనిచేస్తోంది. బాల్య వివాహాలను అంతం చేయడానికి అధికారులు మరియు సంఘాలతో చేయి చేయి కలిపి పనిచేస్తూ, మా జిల్లాల్లో మేము ముందు వరుసలో ఉన్నాము. మేము తీసుకునే ప్రతి చర్య ప్రతి బిడ్డ చదువుకోవడానికి మరియు ఆమె కోరుకునే వయోజనుడిగా ఎదగడానికి అవకాశాలను పొందే భవిష్యత్తుకు మమ్మల్ని దగ్గర చేస్తుంది. 2030 నాటికి పిల్లలపై ఈ నేరాన్ని అంతం చేయడంలో విద్య, అవగాహన మరియు చట్టపరమైన జోక్యం అనే సాధనాలు కీలకమైనవని ఈ నివేదిక రుజువు చేస్తుంది, అని వంగరి కైలాస్ డైరెక్టర్, విజన్ సంస్థ అన్నారు. 99 శాతం మంది ప్రతివాదులు భారత ప్రభుత్వం యొక్క బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారాన్ని ప్రధానంగా ఎన్జీవో ప్రచారాలు, పాఠశాలలు మరియు పంచాయతీల ద్వారా చూశారని లేదా విన్నారని కూడా పేర్కొంది. 2024లో కేంద్రం ప్రారంభించిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారం గురించి అవగాహన కల్పించడంలో ఎన్జీవోలు ప్రధాన చోదక సంస్థలు అని నివేదిక హైలైట్ చేస్తుంది. విద్య పరంగా, సర్వే చేయబడిన 31 శాతం గ్రామాల్లో, 6-18 సంవత్సరాల వయస్సు గల అందరు బాలికలు పాఠశాలకు హాజరవుతున్నారని నివేదిక కనుగొంది, అయితే బీహార్‌లో 9 శాతం మరియు మహారాష్ట్రలో 51 శాతం భారీ అసమానతలు కనిపించాయి. బాలికల విద్యలో పేదరికం (88 శాతం), మౌలిక సదుపాయాల కొరత (47 శాతం), భద్రత (42 శాతం) మరియు రవాణా లేకపోవడం (24 శాతం) అడ్డంకులుగా పేర్కొనబడ్డాయి. బాల్య వివాహాలకు దారితీసిన కారణాలు పేదరికం (91 శాతం), మైనర్ బాలికలకు భద్రత కల్పించడం (44 శాతం), మరియు మరికొందరు సంప్రదాయాలు మరియు నిబంధనలను బాల్య వివాహాల ప్రాబల్యానికి దారితీసే అంశంగా పేర్కొన్నారు. ఈ నేరాన్ని అంతం చేయడానికి భారతదేశం అనుసరిస్తున్న నమూనాపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జాతీయ కన్వీనర్ రవికాంత్ మాట్లాడుతూ, "ఈ నివేదికలోని ఫలితాలు మనలో ప్రతి ఒక్కరికీ అనూహ్యంగా ప్రోత్సాహకరంగా ఉన్నాయి. వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రజలలో చట్ట భయాన్ని సృష్టించడానికి మా నివారణ, రక్షణ మరియు ప్రాసిక్యూషన్ నమూనా దేశవ్యాప్తంగా ఫలితాలను పొందుతోందని పరిశోధనలు చూపిస్తున్నాయి. ప్రభుత్వాలు, పరిపాలనలు, పోలీసులు, సమాజ కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలతో ఈ సమన్వయ ప్రయత్నాలను కొనసాగిస్తే, భారతదేశం 2030 నాటికి బాల్య వివాహ రహితంగా మారుతుందని మేము విశ్వసిస్తున్నాము." భారతదేశంలోని విభిన్న సామాజిక మరియు సాంస్కృతిక సందర్భాలను సూచించడానికి జోన్ వారీగా ఎంపిక చేయబడిన ఐదు రాష్ట్రాల నుండి 757 గ్రామాల నుండి వచ్చిన ఫీల్డ్ డేటా ఆధారంగా ఈ నివేదిక రూపొందించబడింది మరియు మల్టీస్టేజ్ స్ట్రాటిఫైడ్ రాండమ్ శాంప్లింగ్‌ను స్వీకరించింది. గ్రామ స్థాయి డేటాను సేకరించడానికి ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సహాయక నర్సు మంత్రసానులు, పంచాయతీ రాజ్ సంస్థ ( పి ఆర్ ఐ) సభ్యులు మొదలైన ఫ్రంట్‌లైన్ సర్వీస్ ప్రొవైడర్లను సంప్రదించారు. 2030 నాటికి బాల్య వివాహాలను నిర్మూలించడానికి బాల్య వివాహ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం, మెరుగైన రిపోర్టింగ్ విధానాలు, తప్పనిసరి వివాహ నమోదు మరియు బల్ వివాహ ముక్త్ భారత్ పోర్టల్ గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించడం ఈ నివేదికలోని ముఖ్య సిఫార్సులలో ఉన్నాయి. బాల్య వివాహ రహిత భారతదేశం కోసం సమీకరించడానికి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జాతీయ దినోత్సవాన్ని నియమించాలని కూడా నివేదిక సిఫార్సు చేసింది.

## సహధర్మచారిని కోల్పోయిన మిత్రులు సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులునిపరమార్శించిన : అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా నాయకులు




**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** ఈ మధ్యనే సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సతీమణి మరణించిన విషయం తెలిసిందే. అయితే మేము సకాలంలో వనపర్తి లో లేకపోవడంతో ఆ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినందున మంగళవారం రోజు ఆంజనేయులు సిపిఎం పార్టీ ఆఫీసులో ఉన్నారనీ తెలుసుకుని, పార్టీ ఆఫీసుకు వెళ్ళి కలిసి పరమార్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి సతీమణి పార్తివ దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇచ్చినందున వేలమంది విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే విధంగా ఆమె చనిపోయిన బ్రతికి ఉన్నట్లేనని, ఆంజనేయులు సమాజ స్ఫూర్తికి మేమంతా అభినందించడం జరిగిందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు గణపురం కృష్ణ, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి దేవరకొండ లతక్క, ప్రజా సంఘ నాయకులు జి టీ.శ్యామ్, దయానంద్ ముదిరాజ్, వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, గంధం భరత్, రామస్వామి, నాగరాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## వెక్కిరిస్తున్న క్రీడా మైదానాలు

**- పిచ్చి మొక్కలు దర్శనమిస్తూ కనిపించని సౌకర్యాలు**
**- గ్రామీణ క్రీడలకు అందని ప్రోత్సాహం**
**- మరికల్ మండలంలో నిరుపయోగంగా మారిన క్రీడా ప్రాంగణాలు**




**మరికల్ సూర్య న్యూస్:** గ్రామీణ క్రీడలకు ప్రోత్సహాన్ని అందించే దిశగా పల్లె ప్రగతిలో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు నవ్వులాటగానే కనిపిస్తున్నవి గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులకు ప్రోత్సహించాలని భావించి ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు సౌకర్యాలు లేక వెక్కిరిస్తున్నాయి గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో యువతను క్రీడాకాలను ప్రోత్సహిస్తూ వారిలోని నైపుణ్యాలను వెలికి తీసి క్రీడాలో రాణించేందుకు వీలుగా గత ప్రభుత్వం క్రీడా మైదానాలను ఏర్పాటు చేసింది. నిర్వహణ లోపంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. మరికల్ మండలం ఎల్లిగండ్ల గ్రామ శివారులో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారు.బోర్డులు తగిలించిన కనీస సౌకర్యాలు శిక్షణ ఇచ్చేందుకు శిక్షకుల ఏర్పాటు వంటివి లేకపోవడంతో క్రీడ మైదానాలు నిరుపయోగంగా మారాయి.కొన్ని మైదానాల్లో ఆ బోర్డులకు పేర్లు లేకుండా పోయాయి రెండు పోల్స్ ఎకర్స్ సైజ్ బారను ఏర్పాటు చేసి వదిలేశారు.ఆటలు ఆడే పరిస్థితి లేదు.చాలా క్రీడా ప్రాంగణాలు చెట్లు పిచ్చి మొక్కలతో అధ్వానంగా ఉన్నవి.క్రీడ మైదానాల నిర్వహణను పట్టించుకోకపోవడంతో నిరుపయోగ అలంకరంగా మారయి.క్రీడ మైదానాలకు కేటాయించిన డబ్బులు వృధా అయిందనే విమర్శలు ప్రతి గ్రామాలలో వెల్లవెత్తుతున్నాయి.

## ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదు
## - ఆర్టీసీ డీఎం మురళి దుర్గాప్రసాద్

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అచ్చంపేట ఆర్టీసీ డీఎం మురళి దుర్గాప్రసాద్ అన్నారు మంగళవారం అచ్చంపేట ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్న



ఉద్యోగులు జేఆర్ రెడ్డి, తిరుపతయ్య పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ జేఆర్ రెడ్డి ఆర్టీసీ లాభాల బాటలో నడపడానికి తన వంతుగా ఉద్యోగ ధర్మం పాటించారన్నారు స్థానికంగా ఉంటూ ఆయా గ్రామాల రవాణా సౌకర్యం కోసం కృషి చేశారన్నారు ఆర్టిసి అభివృద్ధికి తనవంతు కృషి చేశారని కొనియాడారు కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు కుటుంబ సభ్యులు జంబుల వెంకట్ రెడ్డి, కర్నాటి రామ్ రెడ్డి, నవీన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి , పద్మమ్మ, స్వరాజ్యలక్ష్మి, హిమబిందు, మౌనిక, హిమవర్ష, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న దేవాలయంలో ఘనంగా శ్రీ దుర్గ దేవి అమ్మవారి పూజలు

**బిజినెపల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని శ్రీ అలెర్మెల్ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా అమ్మవారిని వివిధరూపలలో పూజిస్తున్నారు. మంగళవారం శ్రీ దుర్గదేవిగా



అలంకారంలో అమ్మవారికి మల్లేష్, దామరా శేఖర్ ఆధ్వర్యంలో దంపతులు అభిషేకం నిర్వహించారు. అనంతరం గణేష్ నవగ్రహ,శ్రీనవ దుర్గల హెూమాన్ని వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు, జయంత్, వంశి ఆధ్వర్యంలోనిర్వహించారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులను కండువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్, శ్రీ పద్మావతి మాతృ మండలి సభ్యులు రాజేశ్వరి, ఓరుగంటి రజిత, పుష్పలత, సుమలత, మంజుల,వాణి సింగ్, యూత్ సభ్యులు ఆనంద్ ఆనంద్ సింగ్,బిళ్ళకంటి వినయ్,సన్నీ, వెంకటేష్ మురళి,అల్లోజీ,విఠల్ సింగ్,శ్రీనివాస్,నర్సింహా వినయ్,నీలధర్, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ఇల్లు కూలి పాఠశాలలో తలదాచుకున్న వారిని పరామర్శించిన సంకపురం రాముడు

**ఐజ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో ఆదివారం రోజు. కురుస్తున్న భారీ వర్షాలకు పాత ఇండ్లు గుడిసెలలో నివసిస్తున్న ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ తరుణంలో ఉప్పల గ్రామానికి



చెందిన ఆశీర్వాదం ఇల్లు గోడకూలి ఇంట్లో ఉండడానికి లేకపోవడంతో పాఠశాలలోనే రెండు రోజులుగా నివాసం ఉంటున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఐజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకపురం రాముడు ఇల్లు కూలిన ఆశీర్వాదం ను ఉప్పల గ్రామం వెళ్లి పరామర్శించి తదితరు వివరాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి తక్షణమే ఆర్థిక సహాయం అందించి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బింగి దొడ్డి మాజీ ఎంపీటీసీ చిన్న రాములు, కుటకనూరు మాజీ సర్పంచ్ బిందాస్, ఈడిగోనిపల్లి గోపాలకృష్ణ యాదవ్, స్టీఫెన్ తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో అందరం బాగుండాలి. ఎమ్మెల్యే మెగా రెడ్డి

**గోపాలపేట, సూర్య :** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అందరూ బాగుండాలని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కోరారు మంగళవారం ఏదుల చెన్నారం గోపాలపేట పోలికపహాడ్ బుద్ధారం గ్రామాలలో



శ్రీదేవి శరన్నవరాత్రుల్లో ఉత్సవ భాగంగా దుర్గాష్టమి పర్వదినాన ప్రతిష్టించిన దుర్గామాతను సందర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల మండల కేంద్రంలో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసినందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిట ఆదిత్య రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిజిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ యాపర్ల రామ్ రెడ్డి మధుసూదన్ గౌడ్ సురేష్ గౌడ్ సురేందర్ జానకి రాములు రమేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న అబ్దుల్లా అచ్యుత రామారావు తదితరులున్నారు.

## దుర్గాదేవి ఆశీస్సులతో వనపర్తి నియోజకవర్గ ప్రజలు అన్ని రంగాల్లో విజయం సాధించాలి...
### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** అందరం బాగుండాలి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు మంగళవారం రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్పేట, పొల్కేపహాడ్, బుద్ధారం గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల గ్రామంలోని పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, నాయకులు కొంకి వెంకటేష్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, జానకి రాములు, రమేష్, శివన్న, అబ్దుల్లా, అచ్యుత రామారావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో నూతన టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక
### - సీనియర్ క్రీడాకారులు, ఫిజికల్ డైరెక్టర్లు సమక్షంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి



**వనపర్తి సూర్య న్యూస్:** వనపర్తి జిల్లాలో టెన్నికాయిట్ క్రీడాభివృద్ధికి మరింత శక్తి చేకూరేలా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో టెన్నికాయిట్ సీనియర్ క్రీడాకారులు, పీడీలు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోపాల్ ఈ సమావేశానికి పరిశీలకుడిగా హాజరయ్యారు. కొత్తగా ఎన్నికైన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షులుగా సూర్య చంద్రశేఖర్. ప్రధాన కార్యదర్శిగా రామచంద్రమ్మ, కోశాధికారిగా ఈశ్వరమ్మ ఎన్నికయ్యారు. ఈ పదవులు 2025– 2028 సంవత్సరం వరకు అమలులో ఉండనున్నాయి. ఎన్నికల అనంతరం నూతన అధ్యక్షులు సూర్య చంద్రశేఖర్ మాట్లాడుతూ, "వనపర్తి జిల్లాలో టెన్నికాయిట్ క్రీడాభివృద్ధికి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడకు సంబంధించి నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి రామచంద్రమ్మ మాట్లాడుతూ ఈ బాధ్యత నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని వనపర్తికి టెన్నికాయిట్ రంగంలో మంచి గుర్తింపు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బొలమోని కుమార్, కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమయ్య, వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శేఖర్, టి జి పి డి %d% పీఈటీల సంఘం అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి మన్యం యాదవ్, ఫిజికల్ డైరెక్టర్లు నిరంజన్ గౌడ్, మధు, ఆకుల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొలమోని కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన 28 క్రీడలను వనపర్తి జిల్లాలో విస్తృతంగా అభివృద్ధి చేయాలని. ఈ కొత్త కమిటీకి అభినందనలు అని తెలిపారు.

## స్టేట్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా సెలెక్ట్ అయిన సదుర్ల నవీన్ ను సన్మానించిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** మన వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ విడుదలైన గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో ప్రతిభను కనబరిచి చందాపూర్ గ్రామానికి చెందిన వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు సదుర్ల రామస్వామి బాలమణి వారి రెండోవ కుమారుడు సదుర్ల నవీన్ కి స్టేట్ ఫైనాన్స్ డిపార్మెంట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా సెలక్షన్ అయినందుకు వారికి వనపర్తి పట్టణ శ్రీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరపున వనపర్తి జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్ జిల్లా అధ్యక్షుడు మాందాపూర్ కృష్ణయ్య వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట నాగరాజు రాష్ట్ర ప్రచార కార్యదర్శి చందాపూర్ పాండు వనపర్తి పట్టణ అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్, వనపర్తి అధ్యక్షుడు పుల్లూరు నరసింహ,వనపర్తి పట్టణ ఉపాధ్యక్షులు తక్కశిల నాగరాజు,సదుర్ల సిద్దేష్, జంగమాపల్లె గోపాల్,అశ్విని మంజు, అశ్విని శేషు పెద్దమందడి గణేష్,చుక్కల భాస్కర్,బాంబే శివ,సింగోటం వెంకటేష్ అశ్విని లోకేష్, వనపర్తి టౌన్ క్యాషియర్ అశ్విని తిరుమలేష్, పట్టణ మాజీ అధ్యక్షులు మహాలంక బాలస్వామి చెన్నారం బాలస్వామి నాదస్వర తకశిల నాగేంద్రం కల్వరాల రామకృష్ణ సోషల్ మీడియా విద్యాసాగర్ ఎత్తం గిరి నాదస్వరం విధ్వాన్సులు వెంకటసుబ్బన్న సదుర్ల నవీన్ ని వారి తల్లిదండ్రులను సన్మానించి హృదయపూర్వకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ముఖ్య అతిథులుగా హాజరైన గద్వాల్ నాయి బ్రాహ్మణ సంఘం టౌన్ అధ్యక్షుడు చంద్రిక ని వనపర్తి పట్టణ మరియు జిల్లా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున సన్మానించడం జరిగింది.

## మేరా దేష్ పహలే లో పాల్గొన్న నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** హైద్రాబాద్ లో మంగళవారం జరిగిన ప్రధాని నరేంద్రమోడీ మేరా దేశ్ పహలే కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు,ఎంపి లు,ఎమ్మెల్యేలు రాష్ట్ర పదదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామాజీ మాట్లాడుతు ప్రతి ఒక్కరూ ముందు దేశం తరువాత పార్టీ ఆ తరువాతే కుటుంబం అన్నారు.ఏ స్వార్థం లేకుండా పని చేయాలని అదే స్పూర్తితో ప్రధాని నరేంద్రమోడీ పని చేస్తున్నారనీ ఆతన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## వీధికుక్కల నుండి చిన్నారులను కాపాడండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రం లోని 3వ వార్డు శ్రీనగర్ కాలనీ, శాసన్ పల్లి రోడ్డు, గాంధీ నగర్ ,సింగర్ వీధులలో కుక్కల బెడద ఎక్కువ అయ్యిందని వాటి నుండి చిన్నారులను కాపా డాలని ఆ వార్డు మాజీ కౌన్సిలర్



కాకర్ల నారాయణ మ్మ భీమయ్య మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారు లను కోరారు. వీధిలో కుక్కలతో పాటు పిచిక్కు కలు సైతం తిరుగుతున్నా యని వాటిని పట్టుకోవాలని అధికారుల దృష్టికి తీసుకుపో యినట్లు ఆమె గుర్తు చేశారు. అంతేకాక చిన్నారులు ఒంటరి గా వెళుతున్నారని వారిపై దాడి చేసే అవకాశాలు ఉన్నా యని వెంటనే కుక్కలను పట్టుకోవాలని అన్నారు. వాటి అరుపులతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఆ వీధి ప్రజలు ఎదుర్కొంటు న్నారని ఆమె అన్నారు. అంతేకాక రేబిస్ వ్యాధి రోజురోజుకు కుక్కల నుండి పెరుగుతుందని దీని ద్వారా చిన్నారులకు సోకే అవకా శాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే కుక్కలను పట్టుకుని వాటికి చికిత్సలు నిర్వహించాలని కోరారు.

SGD PHARMA

**WELFARE OFFICER REQUIREMENT**

**SGD Pharma India Pvt. Ltd.**, a Global Leader company in Glass Pharmaceutical Packaging is looking for a "Welfare Officer", for its plant at Vemula, Mahabubnagar, Telangana 509380. The incumbent should be a holder of **MHRM/DHRM/MSW full time degree with 3 to 5 yearsindustrial experience.** He/ She will be responsible for all the welfare activities in the plant for employees in relation to **Legal /Statutory aspects related to this.** Interested candidates are required to send their **Resume along with Self Attested copy of Education Certificate** (as mentioned above) to Karthik. Ravichandran @sgdgroup.com or 8498086902. Shortlisted candidates will be contacted by HR.

సూర్య
www.suryaa.com
బుధవారం
1 అక్టోబర్ 2025

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన - జిల్లా కలెక్టర్ జయేంద్ర బోయి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ క్యాంపును జిల్లా కలెక్టర్ జయేంద్ర బోయి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్17పీఎం నరేంద్ర మోదీ జన్మదినం నుంచి అక్టోబర్ 2గాంధీ జయంతి వరకు నిర్వహిస్తున్న,స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో మహిళలు,పిల్లలకు ఆరో గ్య సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏ కేసులు ఎక్కువగా వస్తున్నాయని,క్యాంపులు నిర్వహిస్తున్న ప్రజల నుంచి సరైన స్పందన లేదని,ప్రజలకు సరియైన అవగాహన కల్పించలేదని డాక్టర్ శ్రావణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు,ఆస్పత్రిలో ప్రసవించిన మహిళను వైద్య సేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డా. శశికాంత్,ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రానికి చెందిన,రాములు,శ్రీనివాస్,రాఘవేందర్,భవాని సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్,ఆర్డీఓలకు వినతి పత్రం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కొల్లూరు గ్రామ ఎస్సీ నాయకులు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్,ఆర్డిఓ,తహసిల్దార్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కొల్లూరు గ్రామంలో దాదాపు 2వేల జనాభా ఉన్న ఎస్సీ కులానికి ఎంపిటిసి కానీ సర్పంచ్ కానీ రిజర్వేషన్ రాలేదని,ఇప్పుడు జరగబోయే స్థానిక సంస్థలలో ఎస్సీలకు ఎంపీటీసీ,సర్పంచ్ పదవులకు అవకాశం కల్పించాలని,సంబంధిత అధికారులకు వినతి పత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, బాలకిష్టయ్య, ఆంజనేయులు, జగన్, వెంకటయ్య, గణేష్, మల్లేష్, యాదయ్య, రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజు కనకదుర్గమ్మ అవతారంలో భక్తులకు దర్శనం



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల పురస్కరించుకొని తొమ్మిదవ రోజు విజయవాడ కనకదుర్గమ్మ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయం చుట్టూ నిమ్మకాయలతో ప్రత్యేకంగా అలంకరించి. విజయవాడలో దుర్గమ్మ తల్లి మాదిరిగా పెబ్బేరులో లలిత దేవి అమ్మవారిని కనకదుర్గమ్మ అలంకారంతోఎంతో చూడముచ్చటగా అలంకరించారు. అమ్మవారిని చూడడానికి రెండు కళ్ళు సరిపోనంత రీతిలో కనకదుర్గమ్మనే ఇక్కడికి వచ్చి కూర్చున్నట్లుగా అలంకరించారు. కార్యక్రమం అనంతరం 9వ రోజూ "చండీ హెూమం" ఘనంగా నిర్వహించారు. ఈ "చండీ హెూమం" కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిర్మల్ దేవుని పల్లి బి కోల్లంపల్లి అప్రోచ్ రోడ్డు కు ఎంపి ప్రతిపాదన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండలం తీర్మల్ దేవుని పల్లి నుంచి కొళ్ళంపల్లి 6 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్డుకు ప్రతిపాదనలు వెంటనే తయారు చేసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పంచాయితీ రాజ్ అధికారులను ఎంపి. డికె. అరుణ ఆదేశించినట్లు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల ఆగ్రామంలో ఎంపి పర్యటించినప్పుడు గ్రామస్తులు ఎంపి దృష్టికి ఈ ప్రతిపాదన తీసుకువచ్చారని తెలిపారు. అలాగే టెలిఫోన్ సిగ్నల్ సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని సిగ్నల్ ఏర్పాటుకు కృషి కోరారని అందుకు స్పందించిన ఎంపి అరుణ మ్మ సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిపారు.

# భావి తరాలకు వేదిక అరుంధతి భవన్

- పది తరాలకు మేలు జరగాలి
- విద్యపై శ్రద్ధతో అద్భుత ఫలితాలు
- జిల్లాలో అన్ని రకాల విద్యాసంస్థలు
- ప్రతిభా పురస్కారం- మహెూత్సవంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**పాలమూరు మేజర్ న్యూస్:** అందరి సహకారం,సమిష్టి కృషితో ఎంతో దూరదృష్టితో ప్రత్యేక స్థలంలో భవనాన్ని నిర్మించుకొని భావితరాలకు వేదికగా అరుంధతి భవనాన్ని తీర్చిదిద్దడం గొప్ప విషయమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీ అరుంధతిభవన్లో మంగళవారం అరుంధతి ఉద్యోగ బంధు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ఉచిత సీట్లు సాధించిన మాదిగ విద్యార్థులు, గ్రూప్ -1 గ్రూప్ -2 పోటీల్లో విజయం సాధించిన వారికి ప్రతిభ పురస్కారం మహెూత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గొప్ప పనులు చేసిన వారిని సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని, మనం చేసే కార్యక్రమాలు 10 తరాలకు మేలు జరిగేలా ఉండాలన్నారు. విద్యా,ఉద్యోగ రంగాల్లో ప్రతిభ చాటిన వారిని గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని, నిర్వాహకులను కొనియాడారు. తమ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని,విద్యపై ప్రత్యేక దృష్టి పెడితే అద్భుత ఫలితాలు సాధించవచ్చు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మహబూబ్ నగర్ లో అన్ని విద్యారంగా సంస్థలు ఏర్పాటు చేసి విద్యా హబ్బుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఐఐటి కళాశాలను తీసుకొచ్చామని, మెడికల్ కాలేజీ, పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి కోట్ల రూపాయలు తీసుకొస్తున్నామని గుర్తు చేశారు. మెడికల్ కళాశాల ఏర్పాటుకు తిరుమల హిల్స్లో 20 ఎకరాల భూమిని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాదు లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా అన్ని రకాల విద్యా వసతులు మహబూబ్నగర్లోనే ఉన్నాయన్నారు. పాలమూరు యూనివర్సిటీకి పద్దెనిమిది కోట్లు, యుజిసి నుండి 100 కోట్లు రూపాయలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని సంకల్పంతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ముందుకు సాగుతున్నమన్నారు. అనంతరం ప్రతిభా పురస్కారాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అరుంధతి ఉద్యోగ బంధు సేవా సమితి అధ్యక్షులు జుట్ల హనుమంతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎల్. రాములు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి యాదయ్య, కోశాధికారి రామచంద్రయ్య సహాయ కార్యదర్శి పట్నం చెన్నయ్య తో పాటు డాక్టర్ సామెల్, విజయకాంత్, రజనీకాంత్, నర్సింలు,సాయినాథ్, కమిటీ



నాయకులు హరిప్రసాద్, రామస్వామి,సువార్తమ్మ,నవనీత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు నవనీత,సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుదాల, వాహనాల పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ

**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దుర్గా మాత ఆశీస్సులతో శాంతియుత వాతావరణంలో జరుగాలి.**

**వనపర్తి క్రైమ్ సూర్య న్యూస్ :** నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం రోజు దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయదశమి పర్వదినం సందర్భంగా నవరాత్రి వేడుకల్లో దుర్గాష్టమి సాయుధ దళ పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్.,వారి సతీమణి అపర్ణ మరియు పోలీసు అధికారులతో కలిసి పోలీసులు విధులలో వినియోగించే ఆయుదాలకు, మరియు వాహనాలకు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం,అవరోదం లేకుండా ఉండాలని బ్రాహ్మణుల



మంత్రోచ్చారణాల మధ్య పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసు ఆయుధాలకు, వాహనాలకు పూజలు నిర్వహించామన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిషలు ప్రజలకు అందుబాటులో ఉండి



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొనేలా దుర్గా మాత కరుణా, కటాక్షాలు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసువారిపై ఉండాలని ఎస్పీ, కోరారు. ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు,సిబ్బందికి, ప్రజలకు వారి వారి జీవితాలలో ఈ విజయదశమి శాంతి సౌభాగ్యాలను విలసిల్లేలా ఆ దుర్గమ్మ ఆశీస్సులు అందించాలని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీసతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ , వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి , వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ,రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, సురేందర్, మగ్దూం బారి, జిల్లాలోని ఎస్సైలు, సాయుధ దళ పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు.

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**వనపర్తి సూర్య ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్ల కోసమై జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ భవనాలను తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత మార్కెట్ సముదాయాన్ని, జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల, జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సహా రాజపేట సమీపంలోని ఐటిఐ, వై టీ సీ భవనాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ప్రభుత్వ భవనాల్లో స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు, కౌంటింగ్ హాల్ ఏర్పాటు కోసం కావాల్సిన సదుపాయాల గురించి ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్స్ కోసం అనువైన భవనాలను ఎంపిక చేసుకున్న అనంతరం వాటిలో సీసీ కెమెరా ద్వారా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ పర్యవేక్షణ చేసేందుకు ఏర్పాట్లు చేయించాలన్నారు. అదేవిధంగా వాటిల్లో కౌంటింగ్ కు కావలసిన అన్ని రకాల సదుపాయాలతో పాటు, బారికేడ్స్, పోలీసు భద్రత కోసం ఏర్పాటు చేయించాలన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మండల తహసిల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ భాను ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## దుర్గాదేవి అలంకరణతో దర్శనమిచ్చిన వాసవి మాత.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 9వ రోజు వాసవి మాత అమ్మవారు దుర్గాదేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హెూమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు.ఆనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు, మహిళలు భక్తులు ఉన్నారు.

## రుక్కంపల్లి గ్రామంనుంచి మొదటి ఎంబిబిఎస్ గా జుర్కి సాత్విక.



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నవాబుపేట మండలంలోని రుక్కంపల్లి గ్రామానికి చెందిన జుర్కి సాత్విక,మొట్టమొదటిసారిగా రుక్కంపల్లి గ్రామం నుంచి ఎంబిబిఎస్ కు ఎంపికైంది... మండల సీనియర్ పాత్రికేయులు నమస్తే తెలంగాణ రిపోర్టర్,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జుర్కివెంకట్ రాములు,జుర్కివిజయల కూతురు సాత్విక నీట్ 2025మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 3035ర్యాంకు సాధించి,ప్రస్తుతం వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది..నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సాత్విక ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల మండలంలోని వివిధ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, మేధావులు, జర్నలిస్టులు, రుక్కంపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ పువ్వులతో అందంగా పేర్చి బతకమ్మను తయారుచేసి ఆటపాటలు పాడుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డిపి సువర్ణ,ఆర్ఐలు రామాంజనేయులు,గాయత్రి,కార్యాలయ సిబ్బంది మణికంఠ, జ్యోతి, బాలరాజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా రాజమౌళి మాదిగ



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా చెల్లెపాటి రాజమౌళి మాదిగకు నియామక పత్రం అందజేయడంతో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు రాజమౌళి మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తూ చేసిన సేవలను గుర్తించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జిలు ఆడెపు నాగార్జున, మద్దిలేటి మాదిగల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాజమౌళి మాదిగ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఆదేశాల మేరకు కృషి చేస్తాను అని తెలిపారు. ఈ బాధ్యతలను అప్పగించిన మందకృష్ణ మాదిగతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మ స్థాపనే ఆర్ ఎస్ ఎస్ లక్ష్యం..

- మన ధర్మము పై అనేక దాడులు జరిగాయి.
- నాటి ముష్కరులను ఎదుర్కొని నిలబడ్డది హిందువులు మాత్రమే.
- ధర్మని కాపాడేది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్..
- ప్రాంత ప్రచారక్ యాదగిరి రెడ్డి.



**కోస్గి సూర్య న్యూస్:** హిందు ధర్మ స్థాపనకు పాటుపడే ఏకైక సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాత్రమే నని ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ యాదగిరి రెడ్డి అన్నారు.మంగళవారం కోస్గి మండల స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ఎస్ శత వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో వివేకానంద చౌరస్తా నుండి రామాలయం చౌరస్తా,తెలుగు వీధి, హరిజన వీధి, మున్నూర్ వాడ మీదుగా రాంలీల మైదానం వరకు స్వయం సేవకులు పథ సంచలనం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందువుల సంఘటన కోసం వంద ఏళ్ల క్రితం హెగ్డేవార్ ఐదు మంది కార్యకర్తలతో నాగపూర్ లో ప్రారంభమైన సంఘం 65 దేశాలలో తన కార్యకలాపాలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. సమాజ హితం కోసం పాటుపడే స్వయం సేవకులు నిస్వార్థంగా దేశ సేవలో నిమగ్నమయ్యారని అన్నారు.స్వాతంత్ర్యం కు ముందు అనేక హిందు దేవాలయాలను ధ్వంసం చేసారని,వాటిని నిర్మించుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.దేశంలో ఎక్కడ విపత్తులు జరిగిన స్వయం సేవకులు ముందుంటారని,దివి సీమ ఉప్పెనలో స్వయం సేవకులు తమ సేవలు అందించారని అన్నారు.మనిషి నిర్మాణమే సంఘ ధ్యేయమన్నారు.ఈ దేశం నాది అనే భావన ప్రతి ఒక్కరిలో రావాలని అన్నారు.హిందు మతం మీద అనేక కుట్రలు జరిగాయని,లక్షల మందిని మత మార్పిడిలు చేసినట్లు ఆయన అన్నారు.దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ యువకుల లో దేశ భక్తిని పెంపొందిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ అని అన్నారు.ఆర్ఎస్ఎస్ ఎవరికి వ్యతిరేకం కాదని ఎవరైతే గోవులను చంపుతారో,ఎవరైతే మన అడబిడ్డలను వేదిస్తారో,ఎవరైతే హిందు మతాన్ని ద్వేషిస్తారో,ఎవరైతే దేశానికి వ్యతిరేకంగా పని చేస్తారో వారిని ఆర్ఎస్ఎస్ వ్యతిరేకిస్తుందని అన్నారు.కుటుంబ విలువలను కాపాడుతూ దేశ భక్తి కలిగిన యువకులను సంఘం తయారు చేస్తుందని అన్నారు.ఆర్ఎస్ఎస్ వందేళ్ల ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం హిందువుగా మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈసందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు కమలయ్య గౌడ్,వినోద్,మరియు స్వయం సేవకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి
## అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ కోరారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ప్రతి గ్రామంలో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన కనీసం ఒక్కొక్క కార్యకర్త కైనా అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ భవనాలు, ఆస్తులపై రాజకీయ ప్రచారాలకు సంబంధించి ఎలాంటి రాతలు రాయకూడదని, పోస్టర్లు అతికించరాదన్నారు. ప్రైవేట్ భవనాలపై సైతం ఏమైనా పోస్టర్లు అతికిస్తే సంబంధిత యజమానుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి సందేహాలున్న సంబంధిత అధికారులను అడిగితే తెలియజేస్తా రన్నారు. ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అభ్యర్థులు సహకరించేలా ఆయా పార్టీల నేతలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు, డిపిఓ నాగేంద్రం, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు చురుకుగా పనిచేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నియమావళి మేరకు వివిధ విభాగాల కోసం నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. ఒక్కో విభాగానికి ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించామని, ఆయా నోడల్ అధికారులు ఎన్నికల నియమావళి నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి, విధుల్లో ఎలాంటి పొరపాటులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విభాగాలవారీగా బాధ్యతలు ఎన్నికల సమయంలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల పంపిణీ, రవాణా ఏర్పాట్లు, మీడియా మేనేజ్మెంట్, ఖర్చుల పర్యవేక్షణ వంటి విభాగాలకు నోడల్ అధికారులను నియమించినట్టు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి నోడల్ అధికారి తన బాధ్యతలను చక్కగా నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహించకుండా అత్యంత నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రమణ్యం, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో, శాఖాపూర్ చెక్ డ్యాం దగ్గర దేవరకద్ర మాజీ శాసనసభ్యుడు ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నిరంతరం ప్రజాసేవలో కొనసాగుతున్న ఆల వెంకటేశ్వర రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు అభిలాషించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షుడు టి. శ్రీనివాస్ రెడ్డి మండల సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, పొన్నకల్ మహిముద్, మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు. బి తిరుపతిరెడ్డి, శాఖాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ ఖాజా గోరి, మాజీ ఎంపీటీసీ రంగన్న గౌడ్, మండల సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్ గౌడ్, రాజు నాయక్, కోటాల రాజేందర్, నరేందర్ రెడ్డి, యాదయ్య, బొడ్డు రమేష్, శ్రీశైలం, పొన్నకల్ కృష్ణయ్య, సూర్య మోహన్ రెడ్డి, కొండన్న, కదిరె శ్రీనివాస్ యాదవ్,బి. కృష్ణయ్య, ఎలుసరి బాలరాజు, రఫీ, నక్క రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కిన్నెర దానియేలు,మహేష్ యాదవ్, జహంగీర్ గోరి,యం. డేవిడ్, కృష్ణయ్య యాదవ్, వెంకటేష్, మునగల చంద్రకాంత్,దేవన్న, శేఖర్, హర్యానాయక్, శ్రీను, తిరుపతి, రాము బీఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నల్లమల్ల మహా బతుకమ్మ సంబరాలు.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** నల్లమల ప్రాంతమైన అచ్చంపేట పట్టణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా అచ్చంపేట పట్టణంలో అంగరంగ వైభవంగా నల్లమల్ల మహా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సామూహిక జీవన విధానాన్ని ఐక్యతకు నిదర్శనం. అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇది రెండో సంవత్సరం పెద్ద ఎత్తున మహిళలందరికీ ఒకవోట తీర్చి బతుకమ్మ పండుగ కార్యక్రమంలో మహిళలందరు. సంతోషాలతో జరుపుకునే పండుగ ఐ లవ్ అచ్చంపేట ప్రాంగణంలో పెద్ద ఎత్తున జరిగిన శుభ సూచకం అని టిపిసిసి ఉపాధ్యక్షులు%డ% అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సిపిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు, ప్రజలు, పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

## పౌర హక్కులు కల్పించిన అంబేద్కర్ కి అయిజలో ఘన నివాళి



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పౌర హక్కుల దినం సందర్భంగా ప్రతినెల 30వ తారీఖున అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించాలని భీమ్ ఆర్మీ పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా నిన్న దేశంలో ప్రతి పౌరుడికి హక్కులు ప్రసాదించిన డాక్టర్ అంబేద్కర్ కి అయిజలో ఘనంగా పూల దండా వేసి నివాళులర్పించి ఆయన కల్పించిన హక్కులను స్మరించుకోవడం జరిగింది. ప్రతి ఒక్కరూ డాక్టర్ అంబేద్కర్ పౌర హక్కుల దినం రోజు ఘన నివాళి అర్పించాలని డా. రాజు, టీఎంహెచ్ రాష్ట్ర నాయకులు మేడి కొండా సామెల్, కోనేరు లక్ష్మణ్, భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంచార్జి మాచర్ల ప్రకాష్, భీమ్ ఆర్మీ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు సురేష్, ఆంజనేయులు,రెహమత్ గోల్డ్, రియల్ ఎస్టేట్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎచ్ 44 ఉండవెల్లి మండలం ఇటిక్యాల పాడు సమీపాన రోడ్డు ప్రమాదం



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల పరిధిలోని ఇటిక్యాల పాడు స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై, ఘర్ ధాబా దగ్గర పొద్దున్నే పెను ప్రమాదం తప్పింది. బెంగళూరు నుండి కరీంనగర్ వెళ్తున్న కారు... అదే రూటులో కర్నూల్ నుండి మానవపాడుకు గులాబీ పూలను విక్రయించుటకు వస్తున్న ఆటో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఆటో సుమారు 30 అడుగుల దూరంలో ఎగిరి పడింది. కారు కూడా అదే బోల్తా పడి ధ్వంసం అయింది. ప్రస్తుతం అందరూ సురక్షితంగా ఉన్నారని, స్వల్ప గాయాలు కావడంతో 108లో చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు 108 ఈఎంటి శేఖర్.. పైలట్ నరేష్ తెలిపారు.

## శ్రీ దుర్గా దేవి అలంకారంలో వాసవి మాత



**మల్దకల్ సూర్య న్యూస్:** దసరా నవరాత్రి ఉత్సవాలు 8వ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ రవి చైతన్య ప్రద్యుమ్నులు విశేష పూజలు, హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన, మంగళ హారతులు చేశారు. మంగళవారం పూజా దాతలు నరహరి సూరిబాబు అండ్ సన్స్, బిల్లు కంటి అమర్నాథ్ అండ్ సన్స్ గనేకల్ రామకృష్ణ అండ్ సన్స్ గట్టు డాక్టర్ గుప్తా, డాక్టర్ నరహరి రామాంజనేయులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎలక్షన్లలో భాగంగా బీజేపీ సన్నాహక సమావేశం



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా వివిధ పార్టీలు ఎన్నికల ఎత్తుగడలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల అవగాహన కల్పిస్తూ ఎన్నికల హడావిడిని మొదలు చేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేయడం జరిగినది ఎందుకంటే రాష్ట్రంలో గత పార్లమెంటు ఎలక్షన్లలో అయిజ మండలం 2500 మెజార్టీ ఓట్లు అదే విధంగా 28 బూతులలో మెజార్టీ సాధించినది బిజెపి పార్టీ మిగతా 26 బూతులలో రెండు పార్టీలు కలిసి కూడా బిజెపి పార్టీకి వచ్చిన ఓట్లకు సమానం కాదు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు. ప్రతి ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలకు బిజెపి పార్టీ నుండి ఎక్కువ మొత్తంలో పోటీదారులు ఉన్నారు ఒక్కొక్క స్థానానికి ముగ్గురు ఐదు మంది వరకు పోటీదారులు ఉండడం చాలా సంతోషం ఎందుకంటే ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని ఒక్క పథకాన్ని కూడా నెరవేర్చలేదు కాంగ్రెస్ ను ఆ పార్టీ నాయకులను పార్టీ పథకాలను చూసి ఓటు వేసే వ్యక్తి లేడు గతంలో టిఆర్ఎస్ 10 సంవత్సరాలు పాలించి కుటుంబం అవినీతి తప్ప నువ్వు నేను అంటూ కుటుంబ సభ్యులు ఉద్యోగాలు తప్ప కోట్లు అర్జించడం తప్ప రాష్ట్రంలో ప్రజలకు చేసిన పథకాలు వాళ్ళు చేసిన సంక్షేమ పథకాలు ఎలాంటివి కూడా జనాలకు అందలేదు కాబట్టి రాబోయే స్థానిక ఎంపిటిసిలు జడ్పిటిసి స్థానాలను కచ్చితంగా బిజెపి పార్టీ గెలుస్తుందని ఈ కార్యక్రమాల ద్వారా మాట్లాడడం జరిగినది అదేవిధంగా ఈరోజు భారతదేశంలో 140 కోట్ల ప్రజానీకానికి కావలసిన జీఎస్టీ పూర్తిగా తగ్గింపు చేసి దేశ ప్రజలకు దసరా కానుకగా ఇవ్వడం జరిగినది దీనివలన ప్రజలకు వస్తు సేవలపై పూర్తిగా పన్ను తగ్గించడం జరిగినది గ్రామాలలో వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ పథకాలే కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె ప్రజలకు చేసింది ఏమీ లేదు కాబట్టి స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సమావేశంలో తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ సంజీవరెడ్డి రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సభ్యులు మాదన్న రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు ప్రధాన కార్యదర్శులు వెంకటాపురం మహేష్ పులికల్ రాజశేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ యాపదిన్నె గిడ్డన్న (పులి) జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల ఆంజనేయులు ఐజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ రామకృష్ణ భీమన్న ముదిరాజ్ శంకరన్న టీ నరసింహులు బసవరాజ్ గోపాల్ దేషన్న నరసన్న గౌడ పరశురాముడు భీమ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణమే దేశ అభివృద్ధికి పునాది



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని పీఎంఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏబీవీపీ పాలమూరు,నల్గొండ సంభాగ్ ప్రముఖ్ బీజాపూర్ కరేంద్రనాథ్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ స్థాపనకు నూరు సంవత్సరాలు పూర్తయిన ఈ ప్రయాణంలో వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన అన్నారు.1925లో ఆరంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో ప్రపంచంలోని అనేక దేశాలలో హిందుత్వ ఆధార సంస్థలతో సేవలు అందిస్తోందని తెలిపారు. దేశంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడల్లా స్వయంసేవకులు నిస్వార్థ సేవలు అందించడం సంఘ ప్రత్యేకత అని కరేంద్రనాథ్ పేర్కొన్నారు. హిందువుల ఐక్యత కోసం పంచ పరివర్తన అవసరమని, సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, పౌర విధులు, స్వాధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ బత్తుల నవీన్, డాక్టర్ కృష్ణారెడ్డి, శ్యామ్‌సుందర్, పోల కిషోర్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, విజయభాస్కర్ శర్మ, రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మహేష్, లక్ష్మీనరసింహాచారి, బాలమల్లయ్య, తిరుపతయ్య, రామ్మల్లయ్య, లింగం, శ్రీధర్, శేఖర్, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో అంతర్రాష్ట్ర జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చండి.



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు బోయ రామకృష్ణ సీనియర్ నాయకులతో కలిసి జాతీయ రహదారిపై ఉన్న గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో సులభ్ కాంప్లెక్స్ ముందు ఉన్న తెలంగాణ – కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారిపై ఉన్న గుంతలను పరిశీలించి వెంటనే పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను మరియు మున్సిపాలిటీ కమిషనర్ ను కోరారు. ఎందుకంటే నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు వెంట వేల సంఖ్యలో భారీ వాహనాలు ద్విచక్ర వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులకు ద్విచక్ర వాహనం గుంతలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగకుండా వెంటనే ఆపాలని వడ్డేపల్లి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేని పక్షంలో వాహన రాకపోకలు సాగనివ్వకుండా భారీ జన సంఖ్యలో ధర్నాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ , జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయ వెంకటేశ్వర్లు , పట్టణ ప్రధాన కార్యదర్శి సంజన్న గౌడ్ , మోహన్ యాదవ్ , శేఖర్ ఆచారి , బోయ పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ముందుకు వెళ్లకుండా మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమవుతుందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాససాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టులో 42 శాతం బీసీ రిజర్వేషన్ లకు సంబంధించిన బిల్లు విచారణ అక్టోబర్ 8న తెలుపుతామని ధర్మాసనం చెప్పిన సంగతిని మరిచి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గీకరణ పద్ధతిలో 42 శాతం రిజర్వేషన్ పెంచుతామని ప్రకటించి మోసం చేసిందని అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయకుండా రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెట్టినప్పుడే చట్టబద్ధత ఉంటుందని తెలిసి కూడా ఈరోజు వరకు ఆ ప్రయత్నాలు చేయకుండా ఆర్డినెన్స్ ల పేరుతో, జీవోల పేరుతో కొత్త నాటకాలకు తెరలేపిందన్నారు. చట్ట సవరణ బిల్లులను అసెంబ్లీలో ఆమోదింప చేసుకొని గవర్నర్ దగ్గరకు పంపిన 2 బిల్లుల విషయంలో ప్రయత్నించకుండా 9వ జీవో తీసుకువచ్చి 42 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యం కాదని తెలిసి కూడా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం చూస్తే బీసీల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ విషయంలో స్పష్టంగా అర్థం అవుతుంది అని శ్రీనివాస్ సాగర్ అన్నారు.జీవో తీసుకువచ్చిన రోజే కోర్టులో రెడ్డి జాగృతి వారి నుంచి పిటిషన్ వేయించిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కుతుందన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను బీసీ సమాజం మొత్తం నిశితంగా పరిశీలిస్తుందని భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతున్నామన్నారు.

## ఉన్నత చదువులకై బదిలీపై వెళ్తున్న ఏఈఓ ఉత్తనూర్ లోకరాజ్ కు ఘనంగా వీడ్కోలు పలికిన రైతులు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని ఉత్తనూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని సేవలు అందించిన ఏఈఓ లోకరాజు కు ఘనంగా వీడ్కోలు అందించిన రైతులు, నాయకులు , అధికారులు. రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు అవినాభా సంబంధం ఉంటుందని ఈ సమావేశంలో నిరూపించారు రైతులు. ఏ రంగంలోనైనా ప్రజలకు మంచి చేస్తే ప్రజలు గుర్తించుకుంటారు అనడానికి ఈ సన్మాన సమావేశం మరొక గుర్తు, వివరాల్లోకి వెళ్ళగా జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఉత్తనూరు క్లస్టర్లో వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న లోకరాజు ఏఈఓ ఉన్నత చదువుల నిమిత్తమై వేరే జిల్లాకు బదిలీపై వెళ్ళిపోవడంతో ఇది తెలుసుకున్న రైతులు వారికి సేవలందించిన అధికారికి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఏవో జనార్దన్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకాపురం రాముడు, తాయప్ప, రామదాసు,దేవేందర్,నరేంద్ర వర్మ,మరియు ఏఈఓ లు రైతులు ప్రజలు ఉన్నారు.

# మండలంలో స్థానిక ఎన్నికల కోడ్ అమలు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాలు మేరకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినట్లు సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ఎన్నికల నిర్వహణలతో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం ఉన్న అన్ని రకాల పోస్టింగులపై పూర్తిగా నిషేధించబడినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే లౌడ్ స్పీకర్లు వాడడం, బహిరంగ సమావేశాలు నిర్వహించడం. లాంటి పలు నిబంధనలను ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగిందన్నారు. ఈ దిశలోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలను పాటించాలని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి కోరారు.

# అయిజ పట్టణంలో అర్చకుడు పై హిజ్రాల దాడి హేయమైన చర్య



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయ అర్చకుడు అమరేష్ పై ట్రాన్స్ జెండర్లు దాడి చేయడం హేయమైన చర్య అని ధూపదీప నైవేద్యం అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి ఆచార్యులు తీవ్రంగా ఖండించారు. వివరాల్లోకి వెళ్లగా గత ఆదివారం రోజున తెలంగాణ చివరస్తాల్లో ఒక చిన్న కొట్టులో బుక్స్ సెంటర్ నిర్వహించుకుంటున్న అమరేష్ ను షాప్ లో ఉండగా కొంతమంది హిజ్రాలు దసరా మామూలు ఇవ్వాలి అని అడిగారు. ఆయన ?10 ఇవ్వగా అంత కాదు 500 ఇవ్వాలి అనీ మూకుమూడిగా దాడి చేశారు ఈ దాడిలో అపస్మాక స్థితిలోకి వెళ్లిన అమరేష్ ని స్థానికులు గమనించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనను ఖండించిన పలువురు మంగళవారం అర్చక సమాఖ్య సభ్యులతో కలిసి, పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్ళి అర్చక సంఘం తరఫున మరియు వారి వీరశైవ సంఘం తరఫున కంప్లైంట్ రాసి పోలీసు వారికి అందజేసి, అర్చకుడు అమరేష్ పై దాడి చేసిన వారిపై వెంటనే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా స్థాయి పోలీస్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని వారు అన్నారు. వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది వారిని గుర్తించి దాడి చేసిన వారిలో ఏడుగురు నీ గుర్తించి అట్టి హిజ్రాలపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి బాధితుడికి తగిన న్యాయం చట్టపరంగా అందచేస్తామని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం హర్షనీయం : సిపిఎం మండల కార్యదర్శి



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం హర్షనీయం అని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయని తెలిపారు. పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధమవ్వాలని సూచిస్తూ గ్రామాల అభివృద్ధి కోసం యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు యువత ముందుకు రావాలని ఆయన కోరారు. "గెలిస్తే చరిత్ర, ఓడితే అనుభవం" అనే భావంతో పోటీకి సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు పానుగంటి రవీందర్, కెవిపిఎస్ మండల కార్యదర్శి పాతకుల కొండలు, డివైఎఫ్ఐ నాయకుడు శివ తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డిపల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలోమంగళవారం తొమ్మిదవ రోజు, శ్రీ దుర్గాదేవి రూపంలో అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు పూజా కార్యక్రమాన్ని గన్నోజు మల్లేష్ చారి-మహేశ్వరి దంపతులు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు విరివింటి శ్రీకాంత్ శర్మ సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువతియువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ చీమర్ల జగదీశ్వర్ రెడ్డి, హేమలత దంపతులకు సన్మానించిన



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని సిఎల్ఆర్ కళాశాలలోఉచిత కంటికూర చికిత్స శిబిరం కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఊరట కలిగించేందుకు శంకర నేత్రాలయ %విజయాఖ% ఆధ్వర్యంలో ఉచిత కంటిపుర చికిత్స శిబిరం విజయవంతంగా జరిగింది. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరూ కంటికి తగిన చికిత్సను పొందుకున్నారు తెలకపల్లి మండల ప్రజలందరూ కంటి సమస్యలను మెరుగుపరుచుకున్నారు దాదాపుగా 100 పైగా కంటి ఆపరేషన్లు చేపించుకున్నా రూ మా కంటి సమస్యను గుర్తెరిగి మాకు తగిన చికిత్సలు,ఆపరేషన్లు ఉచితంగా అందించినందుకు మేము చాలా సంతోషకరంగా ఆనందిస్తున్నాం. మా కంటి చూపు మెరుగుపరిచిన దాక్టర్లకు, చీమల రా జగదీశ్వర్ రెడ్డి, హేమలత దంపతులకు మా హృదయపూర్వక ధన్యవాదములు మీలాంటివారు మరెందరు ముందుకు రాగలరు మరెందరో పేద ప్రజలకు ఇలాంటి ఉచిత సేవలు మరెన్నో చేయగలరు అని కోరుకుంటున్నాము సన్మానించినటువంటి యువకులు ఎల్లస్వామి సంపత్ షణ్ముఖ ప్రవీణ్ అన్వేష్ వెంకటేష్ పాల్గొన్నారు

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**చారకొండ, సూర్య న్యూస్ :** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ పాలమూర్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ బోగరాజు రాము పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ ఖండ,చారకొండశాఖ ఆధ్వర్యంలో స్థానిక కనక దుర్గమ్మ తల్లి దేవాలయం చారకొండ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదర్ల రాజ్ కుమార్,వెల్దండ ఖండ కార్యవాహ,వసుల మనోహర్ రెడ్డి,నారోజు రవీంద్రాచారి,ఏలె వెంకటేష్,బండారి నిరంజన్,కేషమోని హరికృష్ణ ,బోయిన్ పల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం - నిట్ లో మెరిసిన నిరుపేద విద్యార్థి...



**మల్దకల్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఉలిగేపల్లి గ్రామానికి చెందిన కురవ తిములమ్మ, కురవ జయన్న దంపతులు కుమారుడు కురవ క్రిష్ణ ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి ఆదిలాబాద్ జిల్లా మెడికల్ కాలేజీలో సీటు సాధించారు.గ్రామం నుండి మొట్టమొదటిసారిగా మెడిసిన్ లో ఎంబిబిఎస్ సీట్ సాధించడం పట్ల ఉలిగేపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే ఇష్టంతో కష్టపడి మన గ్రామంలో విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని భీముడు ప్రశంసించడం జరిగింది, ఇట్టి సన్మాన కార్యక్రమంలో భీముడు, హనుమంతు, జంగిలన్న, జైపాల్, తిమ్మారెడ్డి, టమాట తిమ్మప్ప, ఎమ్మెల్యే నరసింహులు, కుర్వ నాగప్ప, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరగాలి



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు డిసెంబర్ లో బ్రహ్మాండంగా జరగాలని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు 1008 శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆకాంక్షించారు. సోమవారం మల్దకల్ దేవాలయము నుండి పట్వారి అరవింద రావు దీరేంద్ర దాస్ మధుసూదనాచారి రమేష్ అశోక్ స్వామీజీని కలిసి బ్రహ్మోత్సవాల గురించి చర్చించారు. అనంతరం వారు స్వామీజీకి స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు.

# అక్రమ వారసుల ఇనామి భూమి కబ్జాను అడ్డుకోవాలి.

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**

**- అదనపు కలెక్టర్ కు నీలహళ్లి గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేత.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో రాజకీయ నాయకుల అండదండలతో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాన ఇనాం భూమి ఆక్రమణకు గురైందని, వెంటనే కబ్జాకు గురైన భూమిని కాపాడాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మంగళవారం గ్రామస్థులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 335 సర్వే నెంబ ర్ లోని 5ఎకరాల 16గుంటల ఇనాం భూమిని గ్రామంలో ఉన్న ఇరువర్గాల రాజకీయ పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుస్తూ కబ్జాకు పాల్పడటమే కాగా గ్రామస్తులను నయవంచనకు గురిచేస్తూ అన్యాయానికి ఒడిగట్టారని తెలిపారు. ఎవరైతే ఆంజనేయస్వామి దేవస్థానానికి పూజారిగా సేవ చేస్తారో, వారు ఈ భూమిలో ఉపాధికి వ్యవసాయం చేసుకునే అవకాశం ఉందన్నారు. గత 25 సంవత్సరాలకు పైగా ఈ భూమిపైకి ఎవరూ రాలేదని, ఇదే తరుణంలో రాజకీయ నాయకులు ఏకమై కుట్రకు పాల్పడి ఇనాం భూమిలో రాత్రికిరాత్రే కంప పొదలను తొలగించి చదును చేసి ఆక్రమణకు పాల్పడ్డారని తెలిపారు. ఇనాం భూమి కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ కొంతమంది భూ కబ్జాదారులు సంబంధంలేని కిష్టాచారి అనే వ్యక్తిపై గ్రామానికి సంబంధించి ఇనాం భూమిని దత్తపుత్రుడిగా చిత్రీకరించి కొత్త నాటకానికి తెరతీస్తూ భూ కబ్జాదారులు కిష్టాచారిపై రిజిస్ట్రేషన్ చేయడం అన్యాయమని అన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని ఆలయ భూమిని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు, మండల నాయకులు మునెప్ప,మీసాల కిష్టన్న, భూపతి నాయుడు,ఉరుకుందు, గువ్వల వీరేష్ కృష్ణ, వీరితో పాటు గ్రామస్తులు జగదీష్, పెద్ద ఇస్మాయిల్,రేలంగి,మని, గూవ హనుమంతు,బోయ నర్సింహులు,చిలుక మునెప్ప, బంగారు మల్లేష్, బోయ వీరేష్ పాల్గొన్నారు.

## పానీపూరి బండి ధ్వంసం చేసి యజమానిపై దాడికి పాల్పడ్డ కేసులో ముగ్గురు రిమాండ్

**గద్వాల సూర్య న్యూస్:** పట్టణంలోని సోమవారం రాత్రి అల్లరిమూకలు తాప్పతాగి పానిపూరి బండిని ధ్వంసం చేసి అక్కడున్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించి ఆ పానీపూరి బండి యజమానిపై దాడి చేసి అక్కడున్న గ్యాస్ సిలిండర్లను రొడ్డు మీదకు విసిరి వీరంగం సృష్టించిన ఘటనలో నేడు ముగ్గురిని గద్వాల పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారిని విచారణ అనంతరం రిమాండ్ కి తరలించారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతు గొడవకు ప్రధాన కారణం పానిపూరి తిని చిల్లర డబ్బుల ఇవ్వడం దగ్గరే గొడవ మొదలైనట్లు తెలిసిందని అందులో రాఘవేంద్ర (సోను),శశి,నర్సింహ అనే ముగ్గురు యువకులు మద్యం సేవించి దాడికి పాల్పడ్డారని అలాగే అక్కడే ఉన్న మహిళల పట్ల ఈ ముగ్గురు అసభ్య పదజాలంతో దుసించినట్లు తెలిసిందని పానిపూరి బండి యజమాని మంగళ్ అనే యువకుడి పిర్యాదు మేరకు రాఘవేంద్ర (సోను),శశి,నర్సింహులను అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం ముగ్గురిని రిమాండ్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలుపుతూ ముఖ్యంగా గద్వాల పట్టణంలో ఎవరైనసరే చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వారు ఎంతటివారైన వారిపై ఉక్కుపాదం మోపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ఆరుబయట మద్యం సేవించడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. గద్వాల పట్టణంలోని కాలనీల్లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వారు నిర్మొహమాటంగా పట్టణ పోలీసులను ఆశ్రయించవచ్చని మీరు ఎవరికి బయపడల్సిన అవసరంలేదని మీకు ఎల్లావేళలా పోలీసుల రక్షణ ఉంటుందని ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు - ఆటపాటలతో ఆకట్టుకున్న మహిళలు...



**మల్దకల్ సూర్య న్యూస్:** తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకైన సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు సందర్భంగా మల్దకల్ మండలం కేంద్రంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సిడిపిఓ హేమలత ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చింది ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం వేళ బతుకమ్మలను ఒకచోట పెట్టి చుట్టూరా తిరుగుతూ బతుకమ్మ ఆటపాటలతో సిడిపిఓ హేమలత, అంగన్వాడీ టీచర్స్ దాండియా నృత్యాలతో ఎంతో ఆకర్షణగా నిలిచారు. అనంతరం బతుకమ్మలను చేత పట్టుకొని ఊరేగింపుకు గా వెళ్లి చెరువులో, వాగులో నిమజ్జనం చేశారు.

## మద్దూరు ఘటనపై నిజాలు నిగ్గు తేల్చాలి

- తాజుద్దీన్, యాసీన్ లను వెంటనే అరెస్ట్ చేయాలి
- వారి ఫోన్లు ఎందుకు స్వాధీనం చేసుకోలేదు.
- మతమార్పిడులపై ఉక్కుపాదం మోపాలి
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ,డిమాండ్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మద్దూరు మండ లంలో ఇస్లామిక్ ఉగ్రవాదుల అరాచకాలకు ఒక గిరిజన యువకుడు వారి బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను అని సూసైడ్ నోట్ రాసిన ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి నీజాలను నిగ్గు తేల్చా లని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావునామాజీ డిమాండ్ చేశారు. మంగళవా రం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాద వ్,ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,మాజీ ఉపాధ్యక్షుడు మదన్,చంద్ర శేఖర్ రెడ్డి తో కలిసి మాట్లాడు తు మద్దూరు మండల కేంద్రం లో ఇస్లామిక్ వాదులు అరాచ కాలు సృష్టిస్తున్నారని అన్నారు.అందుకు తాజొద్ది న్,యాసిన్ అనే వారు వ్యాపా రం నిర్వహిస్తు అపులు ఇస్తా మని ఎరవెస్తూ అమాయక వ్యక్తులను వలలో వేసుకుం టున్నారని అన్నారు.వాటి వలలో చిక్కి అప్పు ఇవ్వకుం డానే అప్పు ఇచ్చినట్లు సంతకాలు చేయించుకుని డబ్బుల కోసం వేదిస్తు వారితో బంగారం నాణేలు ఉన్నాయి అక్కడి నుంచి తీసుకువస్తే మీకు కొన్ని నాజరానగా ఇస్తామని ఆశ చూపి నాఖిలి నాణేలు ఇస్తు మోసం చేస్తూనే వారిని చిత్రహింసలకు గురి చేస్తూ న్నట్లు తెలిపారు. మతం మారాలని మీతో పాటు మీ కుటుంబ సభ్యులంతా మతం మారాలని వత్తిడి చేస్తున్నార నీ మతం మారితే పాకిస్తాన్ నుంచి వచ్చే డబ్బులతో మీకు నెలకు 2 లక్షల వరకు ఇస్తామని వలవెస్తు మరోపక్క హిస్తు పట్లావాత్ రమేష్ సూసైడ్ నోట్ రాస్తూ కనిపించకుండా పోయాడని తెలిపారు ఇదివరకు రాంచంద్రప్ప వారి వత్తిడితో మృతి చెందాడని పేర్కొన్నా రనితెలిపారు.రాంచంద్రప్ప,తాజొడ్డిన్ ఫోన్లను సీజ్ చేసి పరిశీలిస్తే వాస్తవాలు బయట పడతాయని సూసైడ్ నోట్ లో తెలిపాడని అన్నారు. అయి నప్పటికీ ఇప్పటి వరకు పోలీ సులు ఎలాంటి విచారణ చేయడం లేదని అన్నారు. సమగ్ర విచారణ జరిపి వాస్త వాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.ఇస్లామిక్ ఉగ్రవాద చర్యలు శృతి మించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తాజాద్దిన్,యాసిన్ కాంగ్రెస్ నాయకులతో అంటగాగు తున్న ఆరోపణలు ఉన్నాయ ని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ముఖ్యమంత్రి నియోజక వర్గంలో జరుగు తున్న ఇలాంటి దారుణాలను పోలీసులు అరికట్టి నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

## మూర్ఛ వ్యాధితో వ్యక్తి మృతి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మూర్ఛ వ్యాధితో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఊరంచుతండాలో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఊరంచుతాండకు చెందిన సోమ్లా నాయక్(36)అనే వ్యక్తికి ఈ మధ్యకాలంలో అప్పుడప్పుడు మూర్ఛ వ్యాధి వస్తుండేదని,ఈనెల 29వ,తేదీన పొలం దగ్గరికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడని,మార్గమధ్యలో మూర్ఛ వ్యాధి రావడంతో సోమ్లా నాయక్ మృతి చెందినట్లు భార్య సుగుణ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## నేడు రాజకీయ ప్రతినిధులతో సమావేశం

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** నేడు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల షెడ్యూల్,మోడల్ కోడ్ అమలు పై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కోయిల్ కొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న కళ్యానగర్ తండాలోని గిరిజన మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు బతుకమ్మను వివిధ రకాల పూలతో అలంకరణ చేసి, బతకమ్మ పాటలతో గిరిజన మహిళలు నృత్యాలు చేశారు. అనంతరం సమీపంలో ఉన్న వాగులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, గిరిజన నాయకులు మాజీ ఉప సర్పంచ్ రాము నాయక్, సందీప్ ,పొట్టి రవి, ఆనంద్, పాండు నాయక్, వినోద్ గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తాండాకో విజయగాధ

## - మూడు కోట్లతో గిరిజన భవన్ నిర్మాణం
## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**సూర్య న్యూస్ :** ప్రతి గిరిజన తండాకు విజయ గాధ ఉంటుందని ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజనుల పోరాటంతోనే తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు అయ్యాయన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో 3 కోట్ల రూపాయలతో గిరిజన భవన్ నిర్మాణానికి జివో విడుదల అయిందన్నారు. శతశాతం కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడుతుందన్నారు. 1976 లో ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో గిరిజనులకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేశారని, ఫలితంగా ఎంతో మంది గిరిజనులు ఉన్నత పదవులు నిర్వహించారని తెలిపారు. నిర్మాణం చేస్తున్న గిరిజన భవన్ లో ఒక అంతస్తులో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు



చేస్తుందని,ప్రతి తాండాకు రవాణా సదుపాయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిమన్నారు. అనంతరం గిరిజన భవన్ నిర్మాణానికి సంబంధించిన జివో కాపీని పాత్రికేయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు ఆర్ శేఖర్ నాయక్, రఘు నాయక్, లింగం నాయక్, కె.శేఖర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, తులసి రామ్ నాయక్, కిషన్ నాయక్ మరియు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నరు



**- ఏకలవ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే :** స్థానిక అంబేద్కర్ కళాభవన్లో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మ గౌరవ పోరాట జెండా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా హాజరై ఏకలవ్యుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఎరుకల ఆత్మ గౌరవ పోరాట జెండాను ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల భవిష్యత్తుకు చదువు ఒక్కటే మార్గమని పిల్లల్ని చదువులో ప్రోత్సహించాలని కోరారు. లాల్ కోట శ్రీనివాసులు, ఎల్సరి బాలరాజు, పర్తిపూర్ శ్రీనివాసులు, గొల్లపల్లి రాములు, లక్ష్మమ్మ, రమేష్ పాల్గొన్నారు.

**:: అగ్రికల్చర్ యూనివర్సిటీలో సీటు సాధించిన మహాలక్ష్మికి 62,500 /-చెక్కు అందజేత :** ఎప్సెట్ లో ర్యాంకు సాధించిన విద్యార్థిని ఎస్.మహాలక్ష్మికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి 62వేల 500 రూపాయల చెక్కును అందజేశారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకొన్న మహాలక్ష్మి, గతేడాది మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన పయనీర్ కార్యక్రమంలో ఎప్సెట్ కు కోచింగ్ తీసుకుని 12362 ర్యాంకును సాధించి, మూడవ ఫేజ్ కౌన్సిలింగ్ లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు సీటు సాధించారు. ఆమె తండ్రి ఇటీవలే మరణించడంతో, యూనివర్సిటీ ఫీజు కూడా కట్టుకోలేని స్థితిలో బాలుర కళాశాల ప్రిన్సిపాల్, ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు ఆమె చదువు మధ్యలో ఆగిపోకూడదనే ఉద్దేశంతో, విద్యార్థినిని ప్రోత్సహించేందుకు విద్యా నిధి ద్వారా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి ఉన్నారు.

## నూతన పరిశ్రమలకు గడువు లోగా అనుమతులు ఇవ్వాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో పరిశ్రమల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా చేయవలసిన పనులు మరియు మంజూరులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 7, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి 14, మొత్తం 21 మందికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జి.ఎం.యాదయ్య,ఎల్.డి. ఎం.చంద్ర శేఖర్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్,కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ ఇంజనీర్ సాయి దివ్య,టి.జి. ఐ ఐ సి జోనల్ కార్యాలయం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి కొండపై నుంచి దిగుడుమెట్లు మార్గం చేయాలి



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం లో త్వరలో జరగబోయే బ్రహ్మోత్సవాలకు కొండపై నుండి దిగుడు మెట్లు మార్గం దేవస్థాన ఆఫీసు వెనక నుండి మార్గము ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కురువ రమేష్ మంగళవారం దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డికి వినతి పత్రము అందజేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కురువ రమేష్ మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి ఉత్సవములు జరుపు విషయంలో కొండపై నుండి భక్తులు కిందికి వచ్చే మార్గం రాజగోపురం వద్దకు రాగానే కొండపైకి వెళ్లే భక్తులు కొండ కిందికి వచ్చే భక్తులు ఎదురు ఎదురుగా వచ్చి తొక్కిసలట ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందనీ పాలకవర్గం స్పందించి కిందికి వచ్చే మెట్ల మార్గం ప్రస్తుత దేవస్థాన ఆఫీసు వెనక నుండి తక్షణ మెట్ల మార్గం ఏర్పాటు చేస్తే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రమాదాలు జరగకుండా సంవత్సరం పొడవునా అమావాస్య పౌర్ణమి ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఉంటుందన్నారు దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఈఓ చొరవ తీసుకొని దిగుడు మెట్లు మార్గం దేవస్థానం ఆఫీస్ వెనుక నుండి మార్గం ఏర్పాటు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరడంతో చైర్మన్ ఈవో. ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు , శ్రీకృష్ణ, జట్టెం కృష్ణయ్య, మల్లేష్, జే. వినోద్ కుమార్, మాసన్న, శంకర్, టి.సతీష్ వెంకటేష్ ,సాయి పాల్గొన్నారు.

## మహమ్మదాపూర్ గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ అవకతవకలపై జిల్లా కలెక్టర్ కి డీస్పీ జిల్లా నాయకులు ఫిర్యాదు:ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ డిమాండ్



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపులో భాగంగా గత వారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఆర్డీవో సమక్షంలో నిర్వహించినటువంటి డిప్ సిస్టం లో భాగంగా పాన్గల్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామానికి ఎస్సీ జనరల్గా మరియు కేతపల్లి గ్రామానికి ఎస్సీ మహిళగా ఆరోజు రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. కానీ నేడు అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఆ యొక్క గ్రామాల రిజర్వేషన్స్ ను తారుమారు చేస్తూ కేతపల్లి గ్రామానికి ఎస్సీ జనరల్గా మరియు మహమ్మదాపూర్ గ్రామానికి ఎస్సీ మహిళా గా రిజర్వేషన్స్ మారుస్తూ కొత్త గా రిజర్వేషన్న్లు ప్రకటించడం జరిగింది. ఈ యొక్క అంశాన్ని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ తక్షణమే ఆరోజు కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో సమక్షంలో డిప్ సిస్టం ద్వారా ఖరారైన రిజర్వేషన్న్లు మహమ్మదాపూర్ గ్రామానికి ఎస్సీ జనరల్ గా కేతపల్లి గ్రామానికి ఎస్సీ మహిళగా ఈ యొక్క గ్రామాలకు కేటాయించి ఎన్నికలు నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. దీనిపై అధికారులు స్పందించి యధావిధిగా అప్పటి రిజర్వేషన్స్ తో ఎన్నికలు నిర్వహించాలని అధికారులనుకోరడంజరిగింది.లేనియెడల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రమైన నిరసన కార్యక్రమాలు ధర్నాలు నిర్వహించి ఆ యొక్క గ్రామాల ఎన్నికను అడ్డుకునే విధంగా మా యొక్క చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి బంకల ఎల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, కార్యదర్శి కురుమన్న, మహేష్, అమీర్, బాలు, గోపాలకృష్ణ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## వనపర్తి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రులు వైభవంగా, దుర్గా దేవి రూపంలో అమ్మవారు



**వనపర్తి సూర్య న్యూస్ :** వనపర్తి పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న విశేష పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తొమ్మిదవ రోజు, మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము మాట్లాడుతూ ం "భారతదేశమంతటా దుర్గామాత అంటేనే మన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారినే పిలుస్తారు. ప్రజల కోరికలు తీర్చే తల్లిగా, ఒక్కొక్క రోజు ఒక్కొక్క రూపంలో అమ్మవారు అవతారాన్ని ధరించి భక్తుల వద్దకు వస్తారు. దుర్గాష్టమి రోజు దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చే అమ్మవారిని దర్శించుకుంటే, కోరికలు నెరవేరుతాయన్న నమ్మకం భక్తుల్లో బలంగా ఉంది" అని తెలిపారు. ఈ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు, కుంకుమార్చన, నవరాత్రి ప్రత్యేక అలంకార సేవలతో అమ్మవారు కొత్త శోభను అలంకరించుకున్నారు . పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో కేటీఆర్ దంపతులతో కలిసి బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దంపతులతో పాటు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల నినాదాలతో సందడిగా మారాయి. పెద్దమ్మతల్లి మహోత్సవాలు ప్రతి ఏడాది తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా జరుగుతాయని, భక్తుల నమ్మకానికి చిరునామాగా నిలుస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ



**దామరగిద్ద సూర్య న్యూస్ :** విజయ దశమి సందర్భంగా దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించిన భజరంగ్ దళ్ దామర్ గిద్ద మండల అధ్యక్షులు మోనేష్ చారి మరియు, సభ్యులు పాల్గొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని భజరంగ్ దళ్ దామర్ గిద్ద సంయోజక్ మోనేష్ చారి ఆకాంక్షించారు. మండలం లోని క్యాతన్ పల్లి, కాన్ కుర్తీ, నర్సాపూర్ గ్రామాలలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో దుర్గ మాత మండపాలలో ప్రత్యేక పూజలు చేసి ,ఆయుధపూజ, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ యువకులు అంత ఒక్కటిగా ఉండాలని హిందూ దర్మం పైన జరుగుతున్నా దాడులను ఎదుర్కోవడానికి ఆయుధ పూజ ద్వారా శక్తి ఉపాసన చేసి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మత మార్పిడి ద్వారా భారతీయ కుటుంబ వ్యవస్థ ను, లవ్ జిహాద్ ద్వారా హిందూ అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని హిందువులు అప్రమత్తం గా ఉండాలని హిందు దర్మం గొప్పతనం తెలుసుకోవాలని కోరారు.

## 9వ రోజు శ్రీ దుర్గాదేవి మాతగా భక్తులను అనుగ్రహిస్తున్న భవాని మాత



**కొత్తకోట రూరల్ సూర్య:** దేవి శరన్నవరాత్రుల లొ భాగంగ 9వ రోజు శ్రీ దుర్గాదేవి మాతగా భక్తులకు దర్శనమిచ్చిన భవాని మాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శ్రీ దుర్గాదేవి మాత గా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. కొత్తకోట అంబా భవానిమాత ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు ఆలయంలో అర్చకులు అమ్మవారికి అభిషేకాలు చేసి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు పొగాకు మహేష్ ,ప్రసాద్, అనిల్, భక్తులకు భోజనాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మదనాపురం సూర్య:** దేవరకద్ర మాజి శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మదనాపురం మండలంలోబి ఆర్ఎస్ అధ్యక్షులు బిట్లీ యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి .మండల కేంద్రంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ఆవరణలో మండల మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రానికి చేరుకొని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు ఆనందాన్ని పంచుకున్నారు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడిన ఆలన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అభయాంజనేయ స్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ ,మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ సర్పంచులు కురుమూర్తి ,శ్రీనివాసులు యాదవ్ ,అంజన్న యాదవ్, జమ్ములు, మాజీ ఎంపిటిసి రామచందర్ , మాజీ మార్కెట్ డైరెక్టర్లు సత్యం యాదవ్ ,దేశీ వెంకటేష్ యాదవ్, నాగరాజు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మద్దెల శ్రీనివాసులు సీనియర్ నాయకులు అచ్యుతారెడ్డి కర్ణాకర్ యాదవ్ సూరిబాబు, అచ్యుత్ రెడ్డి బోయ వెంకటేష్ నరసింహ గౌడ్ వెంకట స్వామి బడుగుల కురుమూర్తి మోహన్ ఫొటో రాములు బడుగుల కృష్ణ నాయక్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా పదవీ విరమణ పొందిన బోజ్యానాయక్‌కు సత్కారం



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చంద్రబండతండకు చెందిన కె. బోజ్యానాయక్ పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా చేరి క్రమంగా ఎదిగి ఎస్ఐ హెూదా వరకు చేరి, ప్రజాసేవలతో తన ఉద్యోగాన్ని పూర్తి చేసి మంగళవారం పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ సర్పంచ్ రాంలాల్ నాయక్, ఉప సర్పంచ్ రవి నాయక్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు మండ్ల సత్యనారాయణ, ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొని శాలువతో ఘనంగా సత్కరించి బోజ్యానాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ అనంతరం సమాజంలో మంచిని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

## శిక్షణ కాలంలో మెలకువలు నేర్చుకొని ఉన్నతంగా రాణించాలి - రిజిస్ట్రార్ ఆచార్యపూస రమేష్ బాబు



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ సౌత్ జోన్ కబడ్డీ టీంకు ఎన్నికైన అభ్యర్థులకు మహబూబ్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. శిక్షణ పొందిన క్రీడాకారులు త్వరలో రాణి చెన్నమ్మ యూనివర్సిటీ,కర్ణాటకలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పియూ పిడి డా వై శ్రీనివాస్ తెలిపారు.రిజిస్ట్రార్ మాట్లాడుతూ ,శిక్షణ కాలంలో మెలకువలు నేర్చుకొని మంచిగా తర్ఫీదు పొంది ఆటలలో రాణించి యూనివర్సిటీకి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డా వై.శ్రీనివాసులు,కబడ్డీ సెక్రెటరీ కురుమూర్తి,కోచ్ లు శ్రీనివాస్ మల్లేష్ పాల్గొన్నారు.

## సాతాపూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు. ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ఈ బతుకమ్మ సంబరాలను కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు శివ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించారు.గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని 100కు పైగా బతుకమ్మలను తయారు చేశారు. ఆటపాటలతో, సంప్రదాయ కీర్తనలతో ఉత్సాహంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఒకే వేదికపై కలసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ రాజేశ్వరరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాన్ని, స్త్రీ శక్తిని ప్రతిబింబిస్తుంది. ఇలాంటి వేడుకలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయి అని తెలిపారు.గ్రామ ప్రజలు, రైతులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## వనపర్తి పాలిటెక్నిక్ ప్రాంగణంలో వెలుగుల కాంతులు

## -వాకర్స్ కల నెరవేర్చిన ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



**వనపర్తి, సూర్య న్యూస్ :** వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం ఇక చీకటి వేళల్లోనూ వెలుగు చూస్తోంది. వాకింగ్ కోసం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కళాశాల ప్రాంగణానికి వచ్చే వాకర్స్‌కి ఓ బోధనగా ఉన్న చీకటిని శాశ్వతంగా పారద్రోలుతూ, శాసనసభ్యులు మేఘారెడ్డి వెలుగులు అందించారు. చాలా కాలంగా ఈ ప్రాంతానికి విద్యుత్ లైట్లు లేని పరిస్థితి వాకర్స్‌కు తీవ్ర ఇబ్బందులను కలిగించింది. ఉదయం తక్కువ వెలుతురులో మార్నింగ్ వాక్ చేయడం, సాయంత్రం చిమ్మచీకటిలో నడక కొనసాగించడం వలన ప్రమాదాలకు గురవుతామేమో అన్న భయం వారిని వెంటాడేది. ఇదే విషయాన్ని స్థానిక వాకర్స్ సమిష్టిగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి తన సేవా గుణాన్ని మరోసారి చాటిచెప్పారు. వాకర్స్ విజ్ఞప్తిని పరిశీలించిన మేఘారెడ్డి ప్రజా అవసరమే తన కర్తవ్యమని భావించి ం కళాశాల ప్రాంగణంలో మూడు ప్రధాన ప్రాంతాల్లో హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారు. ఫలితంగా, ఇకపై వాకర్స్‌కి వెలుగులోనే వాకింగ్ చేసే అవకాశముంటుంది. ఈ సందర్భంగా పలువురు వాకర్స్, ఉద్యోగులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మేఘారెడ్డి ఒక ప్రజాప్రతినిధి మాత్రమే కాదు... ప్రజల మానసిక అవసరాలను అర్థం చేసుకొని స్పందించే ప్రజా మిత్రుడు కూడా అని ప్రశంసించారు. ప్రజల అవసరాల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉండే మెగా రెడ్డి మరోసారి అభివృద్ధిపట్ల తన శైలిని చూపించారు. 'మా వాకింగ్ మార్గానికి వెలుగులు వచ్చినాయి, మా హృదయాల్లో ఆశలు వెలిగినాయి' అంటూ వాకర్స్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## రైతులు ఆధునిక పద్ధతుల్లో విత్తనాలనువాడి అధిక దిగుబడులు సాధించాలి

**- జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు పూర్ణచందర్ రెడ్డి**



**తెలకపల్లి సూర్య న్యూస్ :** రైతులు ఆధునిక పద్ధతుల్లో విత్తనాలను వాడి అధిక దిగుబడులు సాధించాలని నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకు పూర్ణచందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఎన్.ఎం. ఈ. ఓ- ఓ .ఎస్. పథకం క్రింద ఇప్పటికే ఎంపికైన లబ్దిదారులకు ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డి భాస్కర్ రెడ్డి సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాజీ సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ రాజమహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ సూర్య బాలగౌడ్ టీచర్ పర్వతాలు ఆర్ రాములు ఎల్ల స్వామి మండల వ్యవసాయ అధికారి పి నర్సద, సీఈవో ధర్మవీర్, సంఘ కార్యవర్గ సభ్యులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, సంఘ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున రైతులు హాజరై విత్తనాలను స్వీకరించారు.

## శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కర్నూల్ జిల్లా కలెక్టర్.



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తరపున కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## రంగారెడ్డి కలెక్టర్ ను కలిసిన వీణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట కు చెందిన వీణ గ్రూప్ 1లో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక అయి మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో రిపోర్ట్ చేశారు.అనంతరం ట్రైనీ డిప్యూటీ సీఎం వీణ కలెక్టర్ నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

## వరద ప్రభావంతో నీట మునిగిన పంటలు



**కృష్ణ సూర్య న్యూస్ :** ఎగువ మహారాష్ట్ర, కర్ణాటక లో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో దిగువ కృష్ణ,భీమ నదులకు వదిలిన వరద ప్రభావంతో నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని నదీ తీర ప్రాంతాల్లో వందల ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ ,మండల వ్యవసాయ అధికారులతో కలిసి నది పరివాహక ప్రాంతాలు తంగిడిగి,సుకుర్ లింగంపల్లి, ఐనాపూర్, కుసుమూర్తి,కళ్ళహళ్లి, హిందూపూర్, గుడేబల్లూర్, ముడుమాల్, వాసునగర్, మారుతి నగర్ లో భారీ వరదలతో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. వరి 1259 ఎకరాలు,పత్తి 20 ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు పేర్కొన్నారు. నష్టపోయిన రైతులను ఆందోళనకు గురి కావద్దని ప్రభుత్వం వరద బాధితులను ఆదుకుంటుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్,ఏఈఓ అభిలాష్, సునీల్ కుమార్, రైతులు ఉన్నారు.

## మహాకాళి రూపంలో అమ్మవారు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో దేవి నవరా త్రుల ఉత్సవాల సందర్భం గాశ్రీ అంబ భవాని మందిర్ లో అమ్మవారు మంగళవారం మహాకాళీ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ధృవ పేట ఎస్ ఎస్ కె సమాజము ఆధ్వర్యంలో దేవి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాకాళి మాత రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

# స్థానిక సంస్థ ల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలుపాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పక డ్బందీగా, ప్రశాంతంగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫ రెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ పై అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబం ధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగా హన కలిగివుండాలని అన్నా రు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవం తంగా నిర్వర్తించాల ని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాల్లో అన్ని బృందా లు సమన్వయం చేసుకో వాలని సూచించినారు. , జిల్లాలోని చెక్ పోస్టుల్లో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్దిత ఫార్మాట్ లో సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అధికా రుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామి నేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని,అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్ పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్లైన్ %డ% కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియ మించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయు తంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి. శాంతియుత, స్వేచ్ఛాత్మక మరియు పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరిం చారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగిం చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, జెడ్పీ సీఈఓ మొగులప్ప, సీపీ వో యోగానంద్, నోడల్ అధికారులు ఎం. ఏ. రషీద్, రెహమాన్, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి మా ధ్యేయం

- ఎవరైనా అడ్డుపడితే తాట తీస్తాం
- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి
- 20 నెలల్లోనే నాగర్ కర్నూల్ నియోజవర్గానికి రూ 100 కోట్లు నిధులు
- మదనాపూర్ గ్రామంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి





**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండలంలోని మదనాపురం గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామానికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే గ్రామ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు కేటాయించామని తెలిపారు, నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి ఇప్పటికీ ఇప్పటివరకు దాదాపు 1000 కోట్లు నిధులు కేటాయించబడినట్లు ఆయన తెలిపారు, డాక్టర్ మెత్తగా ఉన్నాడు ఏం చేస్తాడు అని కొందరు అనుకున్నారు, కానీ తాను కేవలం అభివృద్ధి గురించే ఆలోచించానని అన్నారు, మార్గంలో మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులైన అభివృద్ధి మార్గంలో నడుస్తుంటారని వారికి ఎవరైనా అడ్డుపడితే టాటా తీస్తానని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు, ప్రజల అభివృద్ధి గ్రామాల అభివృద్ధి పట్ల ఎప్పుడూ కట్టుబడి పని చేస్తామని చెప్పారు, కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణ రావు, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ సర్పంచ్ వంశవర్ధన్ రావు మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి సూర్య బాల గౌడ్ మాజీ ఎంపిటిసి బొప్పల్లినిరంజన్, నాయకులు బీరం బుచ్చిరెడ్డి మేరే శ్రీనివాసులు ఆర్ రాములు రమణ గౌడ్, నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ ఈశ్వరయ్య, శేఖర్ మల్లా చారి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదుకుంట్ల శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు చింత కృష్ణయ్య అతినారావు లక్ష్మణ్ సి నిరంజన్ కోశాధికారి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4న లింగాలలో కరాటే అనుభవ స్థాయి సూచించే కలర్ బెల్ట్ ర్యాంకింగ్ టెస్టు



**లింగాల, సూర్య న్యూస్:** ఆత్మ రక్షణ క్రీడైనా కరాటే విధ్యార్థుల నైపుణ్యం, జ్ఞానం, అనుభవస్థాయి సూచించాడానికి నిర్వహించే కరాటే కలర్ బెల్ట్ ర్యాంకింగ్ పరీక్ష మండల కేంద్రమైన లింగాలలో అక్టోబర్ 4 న నిర్వహిస్తున్నట్లు బ్లాక్ బెల్ట్ డాన్-2 మాస్టర్, కోచ్ ముఖేష్ మాస్టర్ మంగళవారం తెలిపారు.ప్రభుత్వ గుర్తింపు పొందిన నీహెన్ షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీచే మారమూల గిరిజన ప్రాంతమైన లింగాల హై స్కూల్ ఆవరణలో గత 8నెలల నుండి కరాటే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బ్లాక్ బెల్ట్ డాన్-6 గ్రాండ్ మాస్టర్, చీఫ్ ఇన్ స్ట్రక్టర్, సీనియర్ ఎగ్జామినర్, ఫౌండర్ ఏర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఎ. రవి ఆధ్వర్యంలో కరాటే నైపుణ్య పరీక్ష నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కరాటే బెల్ట్ కాంపిటీషన్ లో యెల్లో, ఆరంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ బెల్ట్ టెస్టులు ఉంటాయని తెలిపారు.ఆసక్తి కలిగిన కరాటే క్రీడాకారులు ఆధార్ జిరాక్స్ కాపీ, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని అక్టోబర్ 3వ తేదీ ఉదయం 9 గంటల వరకు సమర్పించాలని కోరారు.పరీక్ష లో ప్రతిభ ఆధారంగా వివిధ విభాగాలలో బెల్ట్లు, మెడల్స్, గుర్తింపు పత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 7780301534 నంబర్ కు సంప్రదించాలన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కొకొంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757